**ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం**

**ప్రాంతీయ వార్తా విభాగం**

**ప్రాంతీయ వార్తలు**

**తేది : 05.05.2024** **సమయం : 18.10 గంటలు**

**ముఖ్యాంశాలు**

1. తెలంగాణలో లోక్ సభ ఎన్నికల ప్రచారం జోరుగా సాగుతోంది. ప్రధాన రాజకీయ పక్షాల నాయకులు 17 లోక్ సభ స్థానాల్లో ప్రచారం ముమ్మరంగా నిర్వహిస్తున్నారు.
2. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ రిజర్వేషన్లకు వ్యతిరేకమని కాంగ్రెస్ సీనియర్ నేత రాహుల్ గాంధీ ఈరోజు ఆరోపించారు.
3. బీజేపీ రిజర్వేషన్లను ఎత్తివేస్తుందన్న కాంగ్రెస్ పార్టీ ప్రచారాన్ని బీజేపీ సీనియర్ నాయకుడు, కేంద్రహోంమంత్రి అమిత్ షా ఖండించారు.
4. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన 4 నెలల్లోనే రాష్ట్రంలో పరిస్థితులు అధ్వానంగా మారాయని బీఆర్ఎస్ అధినేత, మాజీముఖ్యమంత్రి చంద్రశేఖరరావు విమర్శించారు.
5. తెలంగాణలో తీవ్రమైన వడగాలులు పరిస్థితి మరో 24 గంటలు కొనసాగే అవకాశం ఉంది.

## CAMPAIGN

**తెలంగాణలో లోక్ సభ ఎన్నికల ప్రచారం జోరుగా సాగుతోంది. ప్రధాన రాజకీయ పక్షాలు మొత్తం 17 లోక్ సభ స్థానాల్లో ప్రచారం ముమ్మరంగా నిర్వహిస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ కోసం ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రచారం సాగిస్తున్నారు. జాతీయ కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ ఈరోజు తెలంగాణలో ఎన్నికల సభల్లో ప్రసంగించారు. రేవంత్ రెడ్డి, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ రేపటి నుంచి ఈ నెల 10వ తేదీ వరకు నిర్వహించే ప్రచార షెడ్యూల్**

లను ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఈ రోజు ప్రకటించింది. ఈ నెల 9 వ తేదీన కరీంనగర్ తో పాటు హైదరాబాద్లోని ఎల్బీ నగర్ ఎన్నికల సభల్లో రాహుల్ గాంధీ పాల్గొంటారు. ఈ నెల 10వ తేదీన కామారెడ్డి, తాండూరు, షాద్ నగర్ లలో జరిగే ఎన్నికల సభల్లో ప్రియాంక గాంధీ ప్రసంగిస్తారు. బీజేపీ కూడా ప్రచారాన్ని ముమ్మరం చేసింది. పలువురు జాతీయ నాయకులు రాష్ట్రంలో ప్రచారాన్ని నిర్వహిస్తున్నారు. సికింద్రాబాద్ పరేడ్ మైదానంలో ఈ సాయంత్రం నిర్వహిస్తున్న బహిరంగ సభలో కేంద్ర హోంమంత్రి అమిత్ షా పాల్గొంటున్నారు. మల్కాజిగిరి బీజేపీ అభ్యర్థి ఈటల రాజేందర్ కు మద్దతుగా అమిత్ షా ప్రచారం నిర్వహిస్తారు. అంతకుముందు కాగజ్ నగర్, నిజామాబాద్ లలో జరిగిన ఎన్నికల సభల్లో అమిత్ షా పాల్గొన్నారు. వచ్చే వారం తెలంగాణలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఎన్నికల ప్రచారం నిర్వహిస్తారు. మరోవైపు బీఆర్ఎస్ అభ్యర్థులకు మద్దతుగా ఆ పార్టీ అధ్యక్షుడు చంద్రశేఖరరావు, కార్యనిర్వాహక అధ్యక్షుడు తారకరామారావు, మాజీమంత్రి హరీశ్ రావు ప్రచారం చేస్తున్నారు. ( డెస్క్)

**ADD CAMPAIGN**

తెలంగాణ మాజీ గవర్నర్ డాక్టర్ తమిళి సై సౌందరరాజన్ ఈరోజు హైదరాబాద్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. హైదరాబాద్ బీజేపీ అభ్యర్థి మాధవిలతకు మద్దతుగా జియాగూడాలో జరిగిన గంగపుత్రుల సమావేశంలో ఆమె పాల్గొన్నారు. (డెస్క్)

**AMIT SHA**

బీజేపీ రిజర్వేషన్లను ఎత్తివేస్తుందన్న కాంగ్రెస్ పార్టీ ప్రచారాన్ని బీజేపీ సీనియర్ నాయకుడు, కేంద్రహోంమంత్రి అమిత్ షా ఖండించారు. ఎస్సీ, ఎస్టీ, ఓబీసీల రిజర్వేషన్లను పరిరక్షిస్తామని స్పష్టం చేశారు. అయితే ముస్లిం రిజర్వేషన్లకు తాము వ్యతిరేకమని మరోసారి వెల్లడించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన ఫేక్ వీడియోను ప్రచారంలోకి తీసుకురావడం పట్ల అమిత్ షా అభ్యంతరం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీకి నిధులను అందించే ఏటీఏంలా తెలంగాణ ప్రభుత్వం మారిందని విమర్శించారు. ( MSL)

## TRAFFIC

బీజేపీ సీనియర్ నేత , కేంద్ర హోంమంత్రి అమిత్ షా పార్లమెంటరీ ఎన్నికల ప్రచార సభ సందర్భంగా సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్ పరిసరాల్లో ట్రాఫిక్ ఆంక్షలు విధించారు. ఈ ఆంక్షలు ఈరోజు రాత్రి 9 గంటల వరకు అమల్లో ఉంటాయి. పంజాగుట్ట నుండి గ్రీన్ ల్యాండ్స్ , బేగంపేట నుండి పరేడ్ గ్రౌండ్స్ , టివోలి క్రాస్ రోడ్ నుండి ప్లాజా క్రాస్ రోడ్ లలో ట్రాఫిక్ మళ్లింపులు ఉంటాయి. **( PN)**

## RAHUL

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ రిజర్వేషన్లకు వ్యతిరేకమని కాంగ్రెస్ సీనియర్ నేత రాహుల్ గాంధీ ఈరోజు ఆరోపించారు. ఆదిలాబాద్ లోక్‌సభ నియోజకవర్గం పరిధిలోని నిర్మల్‌లో జరిగిన ఎన్నికల ర్యాలీని ఉద్దేశించి రాహుల్ గాంధీ మాట్లాడారు. ప్రజల నుండి రిజర్వేషన్ కోటాను తీసివేయాలని ప్రధానమంత్రి భావిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. రెండు సిద్ధాంతాల మధ్య ప్రస్తుత సార్వత్రిక ఎన్నికలు జరుగుతున్నాయని రాహుల్ గాంధీ అన్నారు. రాజ్యాంగాన్ని పరిరక్షించడానికి కాంగ్రెస్ చేస్తున్న ప్రయత్నాలకు , ప్రజల హక్కులను అంతం చేసేందుకు బిజెపి-ఆర్‌ఎస్‌ఎస్ చేస్తున్న ప్రయత్నాలకు జరుగుతున్న పోటీగా ఈ ఎన్నికలను ఆయన పేర్కొన్నారు. కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తే 50 శాతానికి మించి రిజర్వేషన్లు పెంచుతామన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ప్రజా ప్రభుత్వాన్ని అందిస్తామన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ ఆదిలాబాద్ జిల్లాను తమ ప్రభుత్వం దత్తత తీసుకుని అభివృద్ధి చేస్తుందని హామీ ఇచ్చారు. ఆగస్టు 15వ తేదీలోగా రుణమాఫీ ఎలాగైనా చేస్తామని హామీ ఇచ్చారు. ఆ తర్వాత ఈరోజు సాయంత్రం అలంపూర్ లో ఎన్నికల ప్రచార సభలో రాహుల్ గాంధీ ప్రసంగించారు.

(PTC ఆదిలాబాద్)

**KCR**

**కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన 4 నెలల్లోనే రాష్ట్రంలో పరిస్థితులు అధ్వానంగా మారాయని బీఆర్ఎస్ అధినేత, మాజీముఖ్యమంత్రి చంద్రశేఖరరావు విమర్శించారు. కరీంనగర్ జిల్లాలో జరిగిన ఆత్మీయ సమ్మేళనంలో ఆయన ప్రసంగించారు. అబద్ధపు వాగ్దానాలతో కాంగ్రెస్ పార్టీ, రాష్ట్ర ప్రజలను మోసం చేసిందని ఆయన అన్నారు. గతంలో దళారులు లేకుండా బీఆర్ఎస్ ప్రభుత్వం వరి కొనుగోలు చేసిందని, ప్రస్తుత ప్రభుత్వం రైతులను మోసం చేస్తోందని చంద్రశేఖరరావు విమర్శించారు. హుజురాబాద్ లో తమ ప్రభుత్వంలో దళితబంధును అమలు చేసిందని ఆయన గుర్తుచేశారు. తెలంగాణకు జాతీయ, అంతర్జాతీయ ఖ్యాతి లభించేందుకు తాము కృషి చేశామని ఆయన చెప్పారు. ప్రస్తుతం చాలా కంపెనీలు హైదరాబాద్ నుంచి వెళ్లిపోయేందుకు సిద్ధమవుతున్నాయని పేర్కొన్నారు. తెలంగాణ ఉద్యమం ముగిసిపోలేదని, ఇంకా ఉందని చంద్రశేఖరరావు అన్నారు. (డెస్క్)**

## POSTAL BALLET

హైదరాబాద్ జిల్లాలో మొత్తం 3 ,220 మంది పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. వారిలో 1 ,497 మంది సికింద్రాబాద్ పార్లమెంటరీ నియోజకవర్గం నుంచి, 1072 మంది హైదరాబాద్ నియోజకవర్గం నుంచి ఓటు హక్కు ఉపయోగించుకున్నారు. సికింద్రాబాద్ కంటోన్మెంట్ అసెంబ్లీ ఉప ఎన్నికలో 101 మంది పోస్టల్ బ్యాలెట్ సౌకర్యాన్ని ఉపయోగించుకున్నారు. ఇంటి ఓటింగ్ సౌకర్యం కింద సికింద్రాబాద్ పార్లమెంటు స్థానానికి 358 , హైదరాబాద్‌లో 1 , సికింద్రాబాద్ కంటోన్మెంట్ లో 52 ఓట్లు పోలయ్యాయి. (డెస్క్)

## HEATWAVE

తెలంగాణలో తీవ్రమైన వడగాలులు పరిస్థితి మరో 24 గంటలు కొనసాగే అవకాశం ఉంది. రానున్న 4 రోజులలో తెలంగాణలోని కొన్ని ప్రాంతాల్లో గంటకు 32 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఉరుములు , మెరుపులతో కూడిన ఈదురు గాలులు వీచే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం తెలిపింది. ఈరోజు రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో దాదాపు 45 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. మహబూబ్‌నగర్‌లో అత్యధికంగా 45 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత నమోదైంది.

**(డెస్క్)**

## KISHAN REDDY

ప్రస్తుత లోక్‌సభ ఎన్నికల్లో రాష్ట్రంలో ఇతర పార్టీల కంటే బీజేపీ ఎక్కువ సీట్లు గెలుచుకుంటుందని ఆ పార్టీ తెలంగాణ శాఖ అధ్యక్షుడు , సికింద్రాబాద్ ఎంపీ అభ్యర్థి జి.కిషన్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. ఈరోజు హైదరాబాద్‌లో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు యూనియన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మీట్ ది ప్రెస్‌లో కిషన్‌రెడ్డి మాట్లాడారు. ఈ ఎన్నికల్లో ప్రజలందరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా తెలంగాణలో తొలిసారిగా బీజేపీ పట్ల సానుకూలత వాతావరణం కనిపిస్తోందన్నారు. మహిళలు , యువకులు , రైతులు, మధ్యతరగతి ప్రజలు బీజేపీకి మద్దతిస్తున్నారని కిషన్ రెడ్డి అన్నారు. గ్రామీణ , పట్టణ ప్రాంతాల్లో కూడా పార్టీకి ఆదరణ పెరుగుతుందన్నారు. బీఆర్ఎస్‌తో బీజేపీ ఎప్పటికీ చేతులు కలపదని ఆయన చెప్పారు.

( MSL)

## KTR

పద్మశ్రీ అవార్డు గ్రహీత, కిన్నెరమెట్ల వాద్యకారుడు దర్శనం మొగులయ్యకు ఆర్థిక సహాయం అందజేస్తానన్న తన హామీని బీఆర్ ఎస్ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు తారకరామారావు నిలబెట్టుకున్నారు. ఈరోజు తన నివాసంలో మొగులయ్యకు ఆయన ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ప్రతి నెలా  మొగులయ్యకు ఇచ్చే 10వేల రూపాయల గౌరవ వేతనాన్ని పునరుద్ధరించడంతోపాటు గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని తారకరామారావు కోరారు. గత 5 నెలల నుండి రాష్ట్ర ప్రభుత్వం నుండి నెలవారీ గౌరవ వేతనం అందకపోవడంతో మొగులయ్య ఆర్థిక సమస్యలతో సతమతమవుతున్నట్టు సమాచారం. **(డెస్క్)**

## HIGH COURT

రాష్ట్రంలో ఎస్టీ రిజర్వేషన్లను 6% నుంచి 10%కి పెంచడంపై తెలంగాణ ప్రభుత్వానికి హైకోర్టు నోటీసులు జారీ చేసింది . ఎస్టీ రిజర్వేషన్లను పెంచడానికి సంబంధించి ప్రభుత్వం జారీ చేసిన జి.ఓ 33పై పూర్తి వివరాలతో కౌంటర్ దాఖలు చేయాలని ప్రభుత్వాన్ని ఆదేశించింది.. ఈ జి.ఓ ఆధారంగా ఫిబ్రవరిలో విడుదల చేసిన నోటిఫికేషన్ ప్రకారం గ్రూప్-1 రిక్రూట్‌మెంట్ ప్రక్రియ తుది తీర్పుకు లోబడి ఉంటుందని ధర్మాసనం పేర్కొంది. **(డెస్క్)**

**RAHUL:** Congress Senior Leader Rahul Gandhi today alleged that Prime Minister Narendra Modi was against reservations and wanted to take away quotas from the people. Addressing an election rally at Nirmal under Adilabad (ST) Loksabha constituency in Telangana, Rahul Gandhi claimed that the ongoing general elections is taking place between two ideologies in which congress is trying to safeguard the constitution, while the BJP – RSS combine wants to end it

and people's rights. He said that congress will increase the reservations beyond 50%, if it forms the government at the centre. He also said that Congress will provide people's government if voted to power. Speaking on the occasion Telangana Chief Minister Revanth Reddy assured that Adilabad district will be adopted and developed by the his government. He also reassured that loan waiver will be done at any cost by 15th of August. PTC ADILABAD 12

**KISHAN REDDY**: BJP Telangana State President and Secunderabad MP Candidate G. Kishan Reddy expressed confidence that the party will win more seats than other parties in the present loksabha elections in the state. Speaking at the meet the press organized by Telangana working journalist union in Hyderabad today Kishan Reddy urged all the people to exercise their right to vote in this election. He said that an atmosphere of positivity towards BJP is being noticed in Telangana first time like never before. Women youth, farmers and middle class people are supporting the BJP, he said. He also said that party's popularity is increasing in rural and urban areas also. He ruled out that BJP will never join hands with BRS. MSL ---9

**KTR**: Keeping his promise BRS working President K Tarakarama Rao extended financial aid to noted Kinnera magician and Padmashree Awardee Dharshanam Mogulaiah at his residence today. KTR also urged the State Government to fulfil the assurances given by the previous BRS government including restoring the monthly honorarium of Rs. 10,000 to Mogulaiah. Mogulaiah was reportedly struggling with financial problems as he was not receiving monthly honorarium from the State Government from the last 5 months. DESK 7

**HIGH COURT**: The High Court has issued notices to the Telangana government over the increase in the ST reservation in the State from 6% to 10%, it also directed to the government to file a counter with full details on G.O 33 issued by the

Government increasing the ST reservation. The Bench said that the process of Group-1 recruitment under the notification issued in February on the basis of this G.O will be subject to the final verdict. DESK---6

**HEATWAVE**: Severe heat wave conditions will likely to continue in next 24 hours in Telangana. The Meteorological centre said that thunderstorms accompanied with lightening and dusty winds speed ranging from 32 to 40 kmph are very likely to occur at isolated places in Telangana from during next 4 days. Today also around 45 degrees temperature was recorded in many places in the State. The highest maximum temperature of 45 degrees Celsius was recorded at Mahabubnagar today. DESK---6

**TRAFFIC**: Traffic restrictions were imposed in vicinity of Secunderabad parade grounds till 9 pm this evening in eve of parliamentary election campaign meeting of BJP Senior Leader and Union Home Minister Amit Shah. Traffic diversions will be implemented from Punjagutta to green lands, Begumpet to parade grounds and Tivoli cross road to plaza cross road. PN---5

**POSTAL BALLOT**: A Total of 3,220 persons casted their votes through the postal ballot in the Hyderabad district. 1,497 of them were from Secunderabad parliamentary constituency, 1072 from Hyderabad constituency, 101 votes for the Secunderabad cantonment assembly by polls. Under the home voting facility 358 votes were cast from Secunderabad, One from Hyderabad and 52 from Secunderabad cantonment. DESK---5

**CAMPAIGN:** Campaigning for the loksabha elections in Telangana is going on in full swing. Major political parties are campaigning rigorously in All 17 losabha seats. Chief Minister Revanth Reddy has been campaigning for aggressively for

the Congress party. National Congress leader Rahul Gandhi today addressed two election meetings in Telangana. PCC today announced the campaigning schedules of Revanth Reddy, Rahul Gandhi and Priyanka Gandhi from tomorrow until 10th of this month. Rahul Gandhi will address election meetings at Karimnagar and LB Nagar, Hyderabad on 9th of this month. While Priyanka Gandhi will address election meetings at Kamareddy, Tandur and Shadnagar on 10th of this month. BJP also intensified its campaigning with several national leaders joining in public meetings. Home Minister Amit Shah will address public meeting at Secunderabad parade ground at this evening, support of BJP candidate Eetela Rajender. Earlier Amit Shah addressed election meeting at Kagaznagar and Nizamabad. Meanwhile, Prime Minister Narendra Modi schedule to visit Telangana for election campaign during next week. On the other side BRS also making inroads into the campaign along with party Chief K. Chandrasehkar Rao, Party working President Taraka Rama Rao and Former Minister Harish Rao are campaigning for the BRS candidates. DESK---18

**KCR**: BRS Chief and Former Chief Minister K. Chandrashekar Rao said that things are become worst in Telangana within 4 months of the Congress coming to power. Addressing Athmeey Sammelan in Karimnagar district, K Chandrashekar Rao said the people have been received by the Congress with false promises by Congress. BRS purchased paddy without middlemen in the past, but now farmers are being cheated by government, he said. He reminded that Dhalitha Bhandu has been implemented in Huzurabad by his government. He made it clear that he worked hard to ensure that the Telangana gets name and fame at the National and International level but now many companies are planning to move out of Hyderabad. He also commented that the Telangana movement is not over and it is still there. ---11 DESK

-

**AMIT SHA:** Senior BJP Leader and Union Home Minister Amit Shah has condemned the Congress propaganda that the BJP will scrap reservations speaking at election rally in Kagaz nagar today. He made it clear that the reservations for SC's, ST's, and OBC's will be protected and increased if voted to power in third time. However, Amit Shah reiterated that the BJP was against Muslim reservations. He accused Chief Minsiter Revanth Reddy of promoting his fake video. Amit Shah alleged that the Telangana government has turned into an ATM that supplying funds to the Congress party. MSL

**ADD CAMPAIGN**: Former Governor of Telangana Dr. Tamilasai Soundararajan today participated in a meeting of Gangaputras in support of Hyderabad BJP candidate Madhivilatha at Jiyaguda in Hyderabad. DESK

**HEADLINES**

1. Campaigning for the loksabha elections in Telangana is going on in full swing.
2. Senior BJP Leader and Union Home Minister Amit Shah has condemned the Congress propaganda that the BJP will scrap reservations speaking at election rally in Kagaz nagar today.
3. Congress Senior Leader Rahul Gandhi today alleged that Prime Minister Narendra Modi was against reservations and wanted to take away quotas from the people
4. BRS Chief and Former Chief Minister K. Chandrashekar Rao said that things are become worst in Telangana within 4 months of the Congress coming to power
5. Severe heat wave conditions will likely to continue in next 24 hours in Telangana

**ORDER:** Campaign – Add Campaign - Amit Shah – Traffic - Rahul – KCR – Postal Ballot - **---BREAK** ------Kishan Reddy – Head Wave — High Court – KTR